★

ఒకరికి

స

నా

త

న

మా?

నీలాకాశంలో విహరించడా
నికి పక్షి ఒక్క రెక్కతో పైకి
ఎగరలేదు .. రెండు రెక్క
లూ వుండి తీరాలి.

'సంఘం' అనే 'పక్షి'కి
స్త్రీ పురుషులు ఇద్దరూ
రెండు పక్షాలు. ఇరువురి
లోను సంస్కార భావం
సమానంగా సాగుచేయబడి
తేనే గాని, సంఘం శాంతి
సౌఖ్య నీలాకాశంలో విహ
రించలేదు!

స్త్రీయే దీనికి ముందంజవేస్తే
పురుషుడుమాత్రం...?

ఒకరికి

సం

స్కా

ర

మా

నా?

★

రిటైర్డు డిస్ట్రిక్టుజడ్జీ నరసింహశాస్త్రిల్లవారు యిప్పుడు మద్రాసులో ఉంటున్నారు. శాస్త్రిలగారికి ఒక్క కొడుకు, ఒక్క కూతురు. కొడుకు పేరు వేణు. కొమార్తె పేరు పుష్ప. భార్య చిన్నప్పుడే మరణించి నందున శాస్త్రిలవారు బిడ్డలను అతి గారాబముగా పెంచాడు. వేణు కిప్పుడు 20 సంవత్సరములు. బి.ఏ. సీనియరు చదువుతున్నాడు. వేణుకు పుష్పకు రెండేడ్లు తేడా. పుష్ప స్కూలుఫయినల్ ప్యాసై ఇంటరులో ప్రవేశించింది. చిన్నప్పటినుంచీ పుష్ప అంటే మిక్కిలి ప్రేమ వేణుకు. అన్నంతిన్నా, బడికిపోయినా, చదువుకొన్నా అంతాయిద్దరు ఒకమాటే చెయ్యాలి. తల్లిలేని బిడ్డలని తండ్రిగూడా వారికేకొఱతలేకుండా చూస్తూ వారి ఐకమత్యమునకు చాలా సంతోషపడుతూండేవాడు. కాని ఒక్కచోట చిక్కుగా ఉండేది. తండ్రి కొంచము సనాతనుడు. ఈ కొంచమే కొంపలుతీసేది. పిల్లలిద్దరికి చాలా అడ్వాన్సుడ్ వ్యూస్.

వేణుకు ఇంటరులో కలిశాడు ప్రసాద్. అప్పటినుంచి ఎంచేతో ఇద్దరూ చాలా స్నేహంగా ఉండేవారు. ప్రసాద్ ఎప్పుడూ తమ యింటికి రావడం, అందరూకలసి సినిమాలకు, బీచిలకు తిరగడం శాస్త్రుల వారికి ఏమాత్రము గిట్టదు. ప్రసాదు రావడం చూచాడంటే మరి విరుచుకపడతాడు యింట్లో హిట్లరులాగ. ఒకటిరెండుసార్లు ప్రయత్నించాడు రావద్దని ప్రసాద్‌తో చెప్దామా అని, కాని ఎందువల్లో మానేసాడు.

ప్రసాద్ ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడు. Bar-at-law కోర్సుకు పోవాలెనని ప్రసాద్ తీర్మానించుకున్నాడు. వేణుకు గ్రూప్‌లో పోయింది. పుష్పదేముంది, ఆమె జూనియరునుండి సీనియరుకు మారింది.

● శ్రీమతి కె. సీతాదేవి ●

ఆ సాయంకాలం వాకిట్లో టాక్సి (Taxi) వచ్చి నిలచిఉంది. ఈ మూర్తిత్రయం వంచినముఖాలెత్తకుండా ఆలాగె వెళ్లి తిన్నగా కారులోబడ్డారు. కారు బయలుదేరింది.

ఎట్లో సెంట్రలుచేరారు. ఫస్టుబెల్ అయింది. పెట్టెలోకెక్కాడు ప్రసాద్. ఆతనిజూచి ఒక్కమాటు భోరున ఏడువసాగింది పుష్ప. తనకంటి వెంబడి ప్రవహించుచున్న కన్నీటికాల్వల సంగతి తెలియక పుష్పను ఓదార్చబోయ్యాడు వేణు. ప్రసాద్ దుఃఖము మరి చెప్ప నలవికాదు. ఆతనికండ్లు నిప్పులవలె ఉన్నాయి. ఇదంతాచూస్తే ఒకరినివిడిచిఒకరు బ్రతుకగలరా అనిపిస్తుంది. ఇంతలో బండి కూత వేసింది. దగ్గరకుబోయి ప్రసాదుకు ఏదో చెప్పబోయింది పుష్ప కాని, బండి కదిలింది మరి ఉంటుందా!

ఉత్తర ప్రత్యుత్తరాలు విధివిరామములేకుండా జరుగుతూనే ఉన్నాయి లండను మద్రాసులమధ్య. తానక్కడ చూచుచున్న చిత్ర విచిత్రాలనంతా పూసగ్రుచ్చినట్లు ప్రతిజాబులో వ్రాస్తున్నాడు ప్రసాద్. ప్రసాద్ వద్దనుండి జాబువచ్చిందంటే ఆదినమొక పండుగ వేణు పుష్పలకు. వేణులేనప్పుడు ఆ వుత్తరాన్నే తిరిగి తిరిగి చదువుకొని ఏదో సంతోషించేది పుష్ప.

తిరిగి ఎండకాలపు శలవులు వచ్చాయి. ఈ సంవత్సరంతో చదువులు పూర్తిఅవుతాయి వేణు పుష్పలకు. వేణు యం.ఏ., పుష్ప బి.ఏ. ఒకనెలదినములనుండి శాస్త్రిలవారు ఏదో కొంచము హడావిడిగా ఉన్నాడు. ఒకరోజు మధ్యాన్నము భోజనమైన తదుపరి పడకకుర్చీలో పడుకొని 'అబ్బాయి' అని పిలిచాడు శాస్త్రిలవారు వేణును. 'వస్తున్నానునాన్నా' అంటూ వేణు తండ్రివద్దకు వచ్చాడు. '......ఏం లేదు......పుష్పకిప్పుడు 20 సంవత్సరముల వయస్సైయింది. ఏదో పదిమంది ఒప్పుకోకపోయినా వివాహం చెయ్యకుండా చదువులో దింపాను. బి.ఏ., గూడా పూర్తిఅయింది. యింక త్వరలో ఆనాలుగు తలంబరాలు గూడా పడితే బాగుంటుందేమో అని ఆలోచిస్తున్నాను" అన్నాడు శాస్త్రిలవారు.

వేణు:-అవును నాన్న, నా అభిప్రాయంగూడా అదే. త్వరలో చేయడమే బాగుంటుంది. ఏదో ముగ్గురమూకలసి ఆలోచిద్దాం. పుష్పను పిలువనా? పుష్ప అభిప్రాయముగూడా కనుక్కుంటే బాగుంటుంది అన్నాడు. 'ఏమిటి దాని అభిప్రాయం కనుక్కునేది? నేచెప్పేది వినుముందు. మన సుబ్బరామయ్యను చూచావుగా నీవు? వాండ్లకు ఇప్పుడు రెండుమూడులక్షల రూపాయలకుంది ఆస్థి. వాడు చాలాయోగ్యుడు. వాడికిస్తే బాగుంటుంది? అని అభిప్రాయపడుతున్నాను. ఏమంటావు.'

......'సరే ఏదో ఆలోచిద్దాంలే నాన్నా' అంటూ వెళ్లిపోయాడు వేణు.

*   *   *

పెండ్లిపనులేమో జరుగుతున్నాయి. తాను చెప్పినప్రకారమే జరిగితీరాలంటాడు తండ్రి. ఇది జీవితానికి సంభంధించిన విషయం, కాబట్టి నీవు పూర్తిగా ఆలోచించుకొని నీ అభిప్రాయం నాకు తెలియచేశావంటే నా ప్రాణమైనా అర్పించి నీయిష్టం ప్రకారమే జరిగేటట్టు చూస్తాను అంటాడు అన్న వేణు. తనకా ప్రసాద్ మీదుంది మనసు. మరి ప్రసాద్ మనసో, ఏమో ఏలాఉంటుందో! తీరాచూస్తే అతడేమంటాడో? ఒప్పుకుంటాడనే దానికి ఘట్టి తార్కాణం ఏమీలేదు. ఆతనికి వ్రాయడానికా అసహ్యంగా ఉంటుంది. అతడొచ్చేవరకు ఆపుదామంటే దానికిగూడా ఒప్పుకోడు తండ్రి. మాట యిచ్చాను ఆ ముహుర్తానికే జరిగితీరాలంటాడు. తా నీ సంబంధానికి ఒప్పుకోనుఅంటే, వేణు తనవైపే ఉంటాడు కాని పరిస్థితులేలా మారు

కాదా! వేణుకు దమ్మిడిత్తు ఆస్తిగూడా యివ్వడు తండ్రి. తన నిమిత్తమై అతని జీవితము పాడవదా? అవును. అవుతుంది. అది ముమ్మాటికి నిశ్చయము. తన స్వార్థంకోసం వేణు జీవితాన్ని పాడుచేయడమా? కాదు. అట్లెన్నటికి జరుగదు. అది అధర్మము. తానేమైనాసరే—

తన కోర్కె పూర్తి అవడంతోటే అమెరికాకుపోయి అచ్చటినుండి రావలెననుకొన్నాడు ప్రసాద్. ఆ ప్రకారమే తన ఉత్తరాల్లోగూడా వ్రాశాడు వేణు పుష్పలకు. కాని ఏంచేతో మానుకొని నేరుగా ఇండియాకే బయల్దేరాడు. మద్రాసులో జరిగే గొడవలేమీ అతనికి తెలియవు.

మద్రాసులో దిగీదిగడంతోడనే బయల్దేరాడు నేరుగా శాస్త్రులవారి యింటికి. కారు సరిగ్గా వారి వాకిటముందర నిలిచింది. అలా యింటివైపు చూచాడు ప్రసాద్. ఆ పచ్చతోరణాలు, ఆ మంగళవాయిద్యాలు, ఆ హడావిడి అంతాచూచి బహుశా అది శాస్త్రులవారి యిల్లు కాదేమో అనుకున్నాడు. కాని పరికిస్తే అదేయిల్లు. ఏమిటో దిగి చూద్దామని కారుదిగి లోపలికెళ్లాడు. ఇంకేముంది. తన కెదురుగా అగుపడుతూంది పుష్ప పెండ్లిపీటలమీద. కాళ్లు ఆగాయి. అలాగే నిలుచున్నాడు కొయ్యబొమ్మలాగు. శరీరమంతా ముచ్చెమ్మటలుకమ్మాయి. దేహమంతా ఒడకసాగింది. నోటమాట రావడంలేదు. కండ్లవెంబడి ఒకటి రెండు వేడికన్నీటిబొట్లురాలినై. అంతా హడావిడిగాఉంది. ఎవరిపనుల్లోవారున్నారు. ఈతనిస్థితి ఎవ్వరూ గమనించలేదు. కాని హఠాత్తుగా పుష్ప చూచింది. చూచిజూడడంతోటే 'ప్రసాద్' అని కేకవేసింది. లేవబోయింది గూడా. ప్రసాదును చూచిన సంతోషంలో ఆమె ఎక్కడున్నదిగూడా మరచిపోయింది. అందరు ఆశ్చర్యపోయారు. సుబ్బరామయ్య వెనుకకు తిరిగిచూచాడు. గ్రహించాడు సంగతి. వెంటనేలేచి ఒక్కవిసురులో పొయ్యాడు, 'నాకీపెండ్లి అక్కరలే'దంటూ.

ఏదో పనివుండి లోపలికెళ్లాడు వేణు. జరిగిన గడబిడ అతనికి ఏమీ తెలియదు. కాని వెంటనే ఈ కలకలారావము విని పరుగెత్తుకువచ్చాడు. చూచాడు పరిస్థితి. అతడు నిర్ఘాంతపొయ్యాడు. అంతా అగమ్య గోచరంగాఉంది. పుష్ప ఇంకా పీటలమీద అలాగేఉంది. ఎదురుగా కొంచము దూరములో నిశ్చేష్టుడై నిలబడిఉన్నాడు ప్రసాద్. పెండ్లికొమారుని ఎట్లులైనా బ్రతిమాలి తేబోయిన పెండ్లిపెద్దలతో గూడా తిరిగివచ్చాడు తండ్రి నిరాశుడై. అతడు ససేమిరాఅంటే ససేమిరాఅన్నాడు.

మరి యిప్పుడు కర్తవ్యమేమిటి? ఏం జరగాలి? పుష్ప ఏమౌతుంది? తండ్రివైపు చూచాడు వేణు 'నాన్నా' అన్నాడు. తండ్రి పలుకలేదు. మంగళవాయిద్యములు గూడా ఆగిపోయాయి. అంతా నిశ్శబ్దంగాఉంది. యోచించి యోచించి 'ప్రసాద్ స్నానంచేసివచ్చి పీటమీదకూర్చో' అన్నాడు అతి ధైర్యంగా వేణు. ఈమాట అందరినీ స్థంభీభూతులను జేసింది. శాస్త్రులవారు అక్కడచేరిన నలుగురి సిద్ధాంతులవైపు చూశారు. వారంతా గుడ్లప్పజేసి—

'ఈ ఘోరకృత్యానికి సంఘం ఎంతమాత్రం ఒప్పుకోదు' అన్నారు ఏకగ్రీవంగా.

'ఏం' అన్నాడు వేణు.

'ఏం అంటే? అంతే! అలాఉన్నాయి ధర్మసూత్రాలు.—'

'మరి పెండ్లి అవలేదుగా!'

'అవసరంలేదు. సీటలమీద కూర్చున్నారుగా, అదిచాలు. తిరిగి వివాహమునకు పిల్లవాడికి హక్కున్నది గాని పిల్ల కెంతమాత్రములేదు.'

'ఏంచేత?'

'ఏంచేతంటావేమిటి? అంతే. నీకేంతెలుసు? అలా చెప్పిఉంది మన గ్రంథాల్లో. ఎవరైనా వాటికి కట్టుబడాల్సిందే. లేకపోతే సంఘం వారిని బహిష్కరిస్తుంది.'

తోకత్రొక్కిన తాచులాగైంది వేణు స్థితి. కోపం పట్టలేకపోయాడు. 'మీరంతా' అని ఏదో ప్రారంభించబోయాడు. ఇంతలో తండ్రి అడ్డమువచ్చాడు. కాని ఆతడు లక్ష్యముచేయలే. తన ధోరణి తాను సాగించాడు. 'మీరంతా నే చెప్పబోయ్యే విషయం దయచేసి కొంచము సావకాశంగా వినాలని నా ప్రార్థన. ఈ రోజు ఇచ్చట జరిగిన పరిస్థితి అంతా మీకందరికి తెలిసియేవుంది. ఇప్పుడు నేజెప్పే నాలుగుముక్కలు గూడా విని ఏది న్యాయమో ఏది అన్యాయమో మీరే నిర్ణయించండి. అసలు ఈ సంబంధం నాకుగాని పుష్పకుగాని ఏమాత్రం ఇష్టంలేదు. ఇది మా తండ్రిగారు, మా మేనత్తగారు చేసిన కుట్ర. నా చెల్లియం దే దోషమూ లేదు. అమె పరమసాధ్వియని చెప్పటకు నేను గర్విస్తున్నాను. ఆమె ప్రేమించిన వ్యక్తి ప్రసాద్. కాని కత్తులబోనులో పెట్టి నొక్కాడు మా తండ్రి. దాని ఫలితమే యిది. మూడు సంవత్సరముల నాడు మద్రాసు వదలి లండన్కు పోయిన ప్రసాద్, అందులో తాను మనసార ప్రేమించిన ప్రసాద్, అనుకోకుండా అకస్మాత్తుగా పైనుండి ఊడినట్టు ఎదుట అగుపడినప్పుడు పుష్ప అతనిని పలుకరించకుండా ఉండగలదా? స్వాభావికంగా చూస్తే ఏ మానవహృదయమైనా ఊరుకుంటుందా? ఒకవేళ అలా మైమర చుట తప్పంటారేమో! అయిన అగుగాక. కాని ప్రకృతికి విరుద్ధం ఎంతమాత్రము కాదని నేను ఘంటా పదంగా చెప్పగలను. పెద్దమనుష్యులగా పరిగణించబడే యిచ్చట చేరిన కొంతమంది ఏదో 'సంఘం' 'సంఘం' అని పదిమారులన్నారు. ఏమిటాసంఘం? సంఘం పవిత్రంగా శాశ్వతంగా ఉండాలంటే సంఘ నిబంధనలు సభ్యులందరికీ, వారు స్త్రీలు కానీయండి పురుషులు కానీయండి సమానంగా ఉండాలి. అన్ని ఉడిగి కాటికి కాళ్లుజాపుకొన్న సిద్ధాంతులవారికి నాలుగో పెండ్లి అవుతుంటే సంఘం ఒప్పుకుంటుంది. ప్రపంచ మేమిటో యెరుగని పదేండ్ల పసికూన, ఆ సిద్ధాంతులవారి కొమార్తెకే తిరిగీ పెండ్లవడానికి సంఘం ఒప్పుకో దట. ఇదంతా మనం అంటే పురుషులు సంఘం పేరుతో చేసే ఘోరకృత్యాలు' అని ఇంకా ఏదో చెప్పబోతుం డగా స్త్రీలలో ఏదో కొంత అలజడి జరిగింది. 'కూర్చోండి! కూర్చోండి' అని కేకలేశారు సిద్ధాంతులవారిని. సిద్ధాంతులవారికి ఏమీ బలం అగుపడలే. తిరిగి పెండ్లాడుటకు పుష్పకు హక్కుందన్నారు స్త్రీలందరూ ఒక్క కంఠంతో. ఒక్క జట్టుగా స్త్రీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నారు. ఏవరిపనులు వారందుకొన్నారు. మ్రోగాయి తిరిగి మంగళవాద్యాలు. ప్రసాద్ పెండ్లికొడుకయ్యాడు—